




క్రికెట్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్ : వివిధ క్రికెట్ క్లబ్‌లలో ఆడిన క్రికెట్ క్రీడాకారులకు అందించే క్రికెట్ కిట్లు పంపిణీ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు బుధవారం నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాల్గొని వివిధ క్రికెట్ క్లబ్ లలో ఆడిన 35 మంది క్రికెట్ క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. క్రికెట్లు కిట్లను అందుకున్న క్రీడాకారులను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి , ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి అభినందించారు.



క్రికెట్ కిట్లుపంపిణీ చేస్తున్న ఆదాల, విజయసాయిరెడ్డి

బిజెపి పాలనలో లౌకికతత్వానికి విఘాతం

సిఎఎ అమలును వ్యతిరేకిస్తూ వామపక్షాలు, ప్రజా సంఘాలు నిరసన



నిరసన ర్యాలీ చేపట్టిన వాపమక్ష నాయకులు, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ దేశంలోని లౌకిక తత్వానికి, మతసామరస్యానికి విఘాతం కలిగించే విధంగా పాలన సాగిస్తుందని వామపక్షపార్టీలు విమర్శించాయి. బుధవారం పౌరసత్వ సవరణ (సిఎఎ) చట్టం పేరుతో దేశప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి చర్యలను వ్యతిరేకిస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో వామపక్షపార్టీలు, పౌరహక్కుల సంఘం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 2019 డిసెంబర్ 11న పార్లమెంటులో పౌరసత్వం సవరణ బిల్లు పెట్టినప్పుడు ప్రతిపక్ష పార్టీలు అన్నీ వ్యతిరేకించిన సమయంలో బిజెపి ప్రభుత్వం మజూవాణి ఓటుతో చట్టసభల్లో ఆమోదించిందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్, సిఎఎ చట్టాల అమలుకు వ్యతిరేకంగా అనేక ఉధృత పోరాటాలు జరగడంతో బిజెపి వెనకడుగు వేసిందన్నారు. మళ్లీ తిరిగి ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో తరుణంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తిరిగి పౌరసత్వ బిల్లు ముందుకు తీసుకుచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశంలో ఉన్నటువంటి ముస్లిములను ప్రధానంగా టార్గెట్ చేసి బిజెపి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఈ వ్యవహారం వెనుక ఆర్ఎస్ఎస్ ఉందన్నారు. రైతాంగాన్ని దెబ్బతీసే విధంగా నల్ల చట్టాలను ,నిరుద్యోగులకు ఉపాధి వంటి హామీలు నెరవేర్చకుండా ప్రజలను పక్కతో పట్టించడానికి ఇలాంటి చట్టాలను ముందుకు తీసుకొస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ ఆలోచన చేసి ఎన్నికల్లో బిజెపికి, ఆ పార్టీకి మద్దతు తెలుపుతున్న టిడిపి, జనసేన, వైసిపి పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. ఇటీవల కర్నాటక ప్రాంతంలో బిజెపికి చెందిన పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో 400 సీట్లు గెలిస్తే దేశ రాజ్యాంగాన్ని మార్పు చేస్తామని ప్రకటించడం దారుణమనాన్రు. మైనారిటీల మీద , క్రిస్టియన్ ల మీద దాడులకు పాల్పడుతూ దేశంలో ఉన్న లౌకిక తత్వాన్ని, మత సామరస్యాన్ని విఘాతం కల్పిస్తుందన్నారు. ఈ చర్యలను సిపిఎం ఖండిస్తుందన్నారు. సిఎఎను అమలు చేయబోమని కేరళ ప్రభుత్వం తేల్చిచెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును వెనుకకు తీసుకొని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆందోళన చేపడుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయకుండా కేవలం కార్పోరేట్ శక్తులైన ఆదాని, అంబాని లాంటి వ్యక్తుల ఆర్థికాభివృద్ధికి పనిచేయడం దారుణమన్నారు. దేశంలో పౌరసత్వ సవరణ చట్టం బిల్లు తీసుకురావడం అత్యంత దుర్మార్గమ న్నారు. లౌకిక వాదమే ప్రధానమైన అంశంగా భారత దేశం పాలనలో ఉందని, ప్రపంచ దేశాలల్లో ఒక గుర్తింపు ఉందని, అటువంటి పౌరసత్వ సవరణ బిల్లు అమలు చేయడం వల్ల దేశంలో సుమారు 200 సంవత్సరాల అభివృద్ధి వెనక్కు పోతుందన్నారు. పౌరహక్కుల సంఘం నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివక్ష పూరిత చట్టం అమలుకు కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసిందని, ఇది ప్రజల మధ్య ఐక్యతను దెబ్బ తీస్తుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో లబ్ది పొందాలనే దురుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు .ప్రజల ఐక్యతను దెబ్బతీసే ఈ చట్టాన్ని దేశ ప్రజలంతా ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. ముస్లిం మైనార్టీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించే ఈ చట్టాన్ని అన్ని రాష్ట్రాల్లోనూ అమలు చేయకుండా ఆయా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. బలవంతంగా సిఎఎను అమలు చేయాలని చూస్తే ప్రజల మద్దతుతో రానున్న ఎన్నికల్లో బిజెపి, ఆ పార్టీని బలపరుస్తున్న మిత్ర పక్షాలను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, గోగుల శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీని వాసులు,నగర కార్యవర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్కె రషీద్, సిపిఎం నగర కమిటీ సభ్యులు టి.సూర్యనారాయణ, మూలం ప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి.రమణ, బి.పి నరసింహ ఉన్నారు.

హక్కులు కోల్పోయిన ఆర్‌టిసి కార్మికులు : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు :ఆర్‌టిసిని ప్రభుత్వ రంగంలో విలీనం చేసుకున్న అనంతరం పోరాటం చేసి సాధించుకున్న హక్కులను ఉద్యోగులు కోల్పోయి ఇబ్బందులకు గురౌతున్నారని ఎస్‌డ బ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అయ్యపరెడ్డి అన్నారు. బుధవారం ఆర్‌టిసి డిపోలో ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వ ర్యంలో రెండువ రోజు రిలే దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌డ బ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి సంస్థను ప్రభుత్వ రంగంలో విలీనం చేసుకున్న అనంతరం అప్పటి వరకు అమలు చేస్తున్న సర్కులర్ నెంబరు 012019ని ప్రక్కన పెట్టడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఉద్యోగులు సస్పెండ్‌కు గురైయ్యారన్నారు. అధికారక లెక్కల ప్రకారం 165 మంది ఉద్యోగులు సస్పెండ్ కావడం దారుణమన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 21 మంది ఉద్యోగులు సస్పెండ్ అయ్యారని, వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.కృష్ణయ్య, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ కట్టా సుబ్రహ్మణ్యం, జోనల్ కార్యదర్శి ఎస్‌కె ఖాజావల్లి, జిల్లా ప్రచార కార్యదర్శి టి.దశరద, జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యపరెడ్డి

విద్యుత్ భవన్ సందర్శన

నెల్లూరు :నగరంలోని విద్యుత్తు భవన్‌ను ట్రైనీ కలెక్టర్ వి.సంజన బుధవారం సందర్శించారు.సూపరింటెండెంట్ ఇంజనీర్ వి. విజయన్ ట్రైనీ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతించారు. ట్రైనింగ్ లో భాగంగా విద్యుత్ భవన్ కు రావడం జరిగిందని విద్యుత్ శాఖలో ప్రజలకు అందిస్తున్న సేవలు, ఎటువంటి విధి విధానాలు వారు అవలంబిస్తారో వారి వర్కింగ్ కల్చర్ ఎలా ఉంటుంది అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ భవన్ లోని ప్రతి విభాగాన్ని వారి సందర్శించారు, స్కాడ, మీటర్ టెస్టింగ్ ల్యాబ్ ను సందర్శించి ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించారు. టౌన్ ఏఇ సోమశేఖర్ రెడ్డి , కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ , సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ ఉన్నారు.

నెల్లూరులో గవర్నర్ నజీర్

లబ్ధిదారులకు కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వం జాతీయ పోర్టల్ ప్రారంభ కార్యక్ర మంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. బుధవారం మధ్యాహ్నం విజయవాడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరులోని పోలీసు పెరెడ్ గ్రౌండ్‌కు చేరుకున్న ఆయనకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, మేయర్ స్రవంతి, కలెక్టర్ హరినా రాయణన్, ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు. అక్కడ నుంచి స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని సఫాయి కార్మికులకు లబ్ధిచేకూరేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి పిఎం సూరజ్ జాతీయ పోర్టల్ కార్యక్రమం నిర్వహించారు. కార్మికులందనికీ మోడీ సందేశం వినిపించారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి కార్మికులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ నెల్లూరులో :హాజరయ్యారు. గుంటూరు నుంచి కార్మికురాలితో మోడీ మాట్లాడారు. అనంతరం మోడీ దేశంలోని సఫాయి కార్మికులతో వర్చు వల్‌గా మాట్లాడారు. అనంతరం గవర్నర్ లబ్ధిదారులకు ఎస్ఎస్ఎఫ్‌డిసి, స్త్రీనిధి, ఎస్ఎస్‌కె ఎఫ్‌డిసి, ఆయుష్మాన్‌భారత్ హెల్త్ కార్డులు, ఐఐఐ, కిట్స్ అందజేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం తీసుకొని హెలికాప్టర్‌లో విజయవాడ బయలుదేరి వెళ్లారు. ఉన్నతాధికారులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. గవర్నర్‌రాక సందర్భంగా నెల్లూరులో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.



సఫాయి కార్మికులకు కిట్స్ పంపిణీ చేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

ఓటర్ క్లెయిమ్‌లకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో ఓటర్లు జాబితాకు సంబంధించిన క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించడం వల్ల పెడింగ్ దరఖాస్తులు గణనీయంగా తగ్గాయని కలెక్టర్ ఎం.హరి నారాయణ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లు నమోదు కోసం నామినేషన్లు వరకు నమోదు చేసు కోవచ్చున్నారు. జిల్లాలో మార్చి 13వ తేదీ నాటికి పురుషులు 9లక్షల 41వేల మంది, మహిళలు 9లక్షల81వేల459 మంది థర్డ్ జెండర్ 210 మంది మొత్తం కలిపి 19లక్షల 22 వేల669 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోజనవరి 22తేదీ నాటికి ఓట్ల తొలగింపులు, చేర్పులకొరకు 79 వేల 690 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇన్ చార్జ్ జిల్లారెవెన్యూ అధికారి టీ. బాపిరెడ్డి , టిడిపి ప్రతినిధులు రసూల్ ,హరికష్ణ సురేంద్రబాబు, బిజెపి పార్టీ ప్రతినిధి బి. శ్రీనివాసులు , వైసిపి ప్రతినిధి జి. నారాయణ,బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి శ్రీరామ్ , తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట 1 అంగన్‌వాడ సెంటర్‌లో "పౌష్టికాహార పక్షోత్సవం" కార్యక్రమం బుధవారం నిర్వహించినారు. ముఖ్య అతిథిగా సూపర్ వైజర్ లక్ష్మి దేవమ్మ హాజరయ్యారు. బాలింతలు, గర్బి ణులు, పౌష్టికాహారం పై తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి వివ రించారు. దూబ గుంట గ్రామ మహిళలతో ర్యాలీ నిర్వహించి , అవ గాహన కల్పిం చారు. అంగన్ వాడి కార్యకర్తలు నల్లపు మాధవి, బేబీ ఝాన్సీ, స్వాతి, సునీత, ఈశ్వరమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న నారాయణ వైద్యులు

పొగాకు ఉత్పత్తుల వినియోగంతో నష్టం

ప్రజాశక్తి-నెల్లూరు :పొగాకు ఉత్పత్తులు వినియోగం అనర్థదాయకమని, ప్రాణాంతక వ్యాధులకు గురై చిన్న వయస్సులోనే చనిపోతున్నారని నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం 'నో స్మోకింగ్ డే' ని పురస్కరించుకొని విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దేశానికి యువత వెన్నెముక వంటివారని, దేశ అభివృద్ధి, ప్రగతి సాధించడంలో యువత పాత్ర కీలకమని, అలాంటి యువత ఎక్కువ శాతం మంది ఈ పొగాకు ఉత్పత్తుల అలవాట్లకు బానిసలుగా మారి, వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. నారాయణ వైద్యశాల శ్వాసకోశ వ్యాధుల విభాగాధిపతి డాక్టరు కె.ప్రసన్నపూర్ణ నారాయణ హాస్పిటల్ మానసిక వ్యాధుల విభాగాధిపతిడాక్టర్ ఈ. ఆనంద్ రెడ్డి మాట్లాడారుఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ ఏజిఎం శేఖర్ రెడ్డి , నారాయణ మెడికల్ కళాశాల ఏ.ఓ సందేష్ రైకర్ పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ

నెల్లూరు ప్రజలకు అందులో ఉండి సంక్షేమ పథకాలతో పాటు నగరాన్ని అభివద్ధి పథంలో నడిపించిన పొంగూరు నారాయణను రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని మాజీ మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. నెల్లూరు నగరం 15, 6వ డివిజన్లలో బాబు షఉరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం బుధవారం ఆమె నిర్వహించారు.తొలతు రమాదేవికి ఆయా డివిజన్ల టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు.

అక్రమ బదిలీలను నిలిపివేయాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఉపాధ్యాయుల సిఫారసు బదిలీ లను నిలిపివేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వి. శేషులు, ఎం.వి. చలపతి శర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నో ఉద్య మాలు, పోరాటాలు చేసి సాధించుకున్న ఉపా ధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ ,ప్రభుత్వమే తమ విధానాలకు తిలోదకాలిస్తూందన్నారు. ప్రభుత్వ సిఫార్సుల(నగదు) బదిలీల పేరుతో జాబితా డిఇఒ కార్యాలయానికి వచ్చినట్లుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. గతంలో ఇదేతరహాలో 60 మంది ఉపాధ్యాయులకు సిఫార్సు బదిలీలు చేపట్టారని, ఒకవైపు డిఎస్ సి నోటిఫికేషన ఇచ్చి ఖాళీ పోస్టులను ప్రకటించారని, మ రోవైపు రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుండగా హడావిడిగా పైరవీలతో సిఫారసు బదిలీలను చేపట్టడాన్ని తీవ్రంగా తాము ఖండిస్తుమ న్నారు. ఈ బదిలీలలో లక్షలాధి రూపాయలు చేతులు మారుతున్నాయని, ఈ బదిలీలను ఎలా సిఫార్సు చేస్తారని వారు ప్రశ్నించారు. కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడిచే నగదు బదిలీలను నిలిపివేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం




మాట్లాడుతున్న ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి- ఉలవపాడు

మహిళలు ఆర్థికంగా ఎదుగడమే సిఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉలవపాడులో వైఎస్ఆర్ క్రాంతి పథకం ఆధ్వర్యంలో మండల కార్యాలయం ఆవరణలో ఎపిఎం నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తహశీల్దార్ సుబ్బారెడ్డి, యు ఓ ఆర్ డి ఆర్ ఎల్. చెంచమ్మ, ఎం.పీ.పీ వాయల. మస్తానమ్మ, జెడ్. పి. టీ.సి సభ్యురాలు చేవూరి అరుణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, మండల కోశాధికారి లక్ష్మీ తేజ, వైయస్సార్ క్రాంతి పథకం సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

గుడ్లూరు : మహిళలు ఆర్థికంగా అభివద్ధి చేందడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. గుడ్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ చేయూత సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ప్రసంగించారు. మహిళల కోసం ఏర్పాటుచేసిన 0 వడ్డీ చేయూత, ఆసరా, అమ్మఒడి, విద్య దీవన అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయటం వలన మహిళలు అన్ని రంగాల్లో అభివద్ధి సాధించారన్నారు. మండలంలో 2920 మహిళలకు ఐదు కోట్ల 47,68750 రూపాయలు చేయిత చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఎంపీడీవో వై వెంకటేశ్వర్లు, ఏపీఎం అశోక్, తాసిల్దార్ వెంకటరమణ, గ్రామ సర్పంచ్ శంకరు మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

గుడ్లూరు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన చేయూత సభల ఖర్చులకోసం డ్వాక్రా పొదుపు సంఘాల వివో ల దగ్గర ఏపిఎం నగదు వసులు చేసినట్లు సభలో పాల్గొన్న పలువురు మహిళలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించే వేదికల ఖర్చులకోసం ప్రభుత్వమే విధిగా నిధులు మంజూరు చేస్తున్న మహిళా సంఘం నాయకులు దగ్గర డబ్బులు వసూలు చేయడం దారుణంగా ఉందని పలువురు పొదుపు సంఘాల మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.



గుడ్లూరు మండలంలో..

నర్సులు.. ప్రాణదాతలు..!

'ప్రకాశం'లో నర్సింగ్ విద్యార్థినుల వార్షికోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు : ప్రపంచంలో నర్స్ అంటే ప్రాణదాతగా భావిస్తారని సరోజినీ దేవి నర్సింగ్ కళాశాల నిర్వా హకురాలు కంచర్ల విజయ్ ఇంద్రా దేవి వ్యాఖ్యానించారు. బుధవారం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ సెమినార్ హాలులో బి.ఎస్‌సి నర్సింగ్ విద్యార్థినులు తొలివార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నైటింగేల్ స్మరణతో జ్యోతులు వెలిగించి, ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా విజయ శ్రీనివాస్ ఇందిరా దేవి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో పెరుగుతున్న వృత్తి నైపుణ్యాలను గమ నించాలని సూచించారు. వ్యాధిగ్రస్తుడు వైద్యశాలలో నిర్వి కారంగా పడుకొని ఉన్న సమయంలో నర్సు రాక దేవతను తలపిస్తుందన్నారు. భావ వ్యక్తీకరణ లో విద్యార్థులు ఒకరికొకరు పోటీ పడుతూ ఉండాలని, బీ.ఎస్సీ డిగ్రీ పూర్తయ్యలోగా తాను ఇంగ్లీషులో పరిపూర్ణిత సాధనకు సహాయపడతానని అభయమిచ్చారు. సాఫ్ట్ వేర్ రంగంలో ప్రతి దశాబ్ద కాలంలో ఒడిదుడుకులు ఎదురవుతాయి. వైద్య వత్తిలో అటువంటి పరిస్థితులు ఎదురు కాబోవని ఇంద్రాదేవి స్పష్టం చేశారు. పెరుగుతున్న వైద్యశాలలు(ఆస్పత్రి), వైద్య కళాశాలలు దీనికి తార్కాణ మన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో వైద్య సంబంధిత కోర్సు మంజూరు, విద్యార్థినులకు 100శాతం హాస్టల్ వసతి కల్పించడం కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పట్టుదలకు తార్కాంణమన్నారు. జర్మనీ కోర్స్ ఆరు నెలల్లో శిక్షణ పూర్తి చేయించి అక్కడ లక్షల వేతనాలతో (ప్రకాశం) సరోజినీ దేవి కళాశాల విద్యార్థులు అలరారేలా చేయించడం తన లక్ష్యమన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ 120 విద్యార్థులతో ప్రారంభమైన ఇంజనీరింగ్ కాలేజీ వేలాది మందితో ప్రఖ్యాతిగాంచి, ప్రపంచ దేశాలలో పలు ప్రముఖుల కంపెనీలలో వర్ధిల్లు తుందని, నర్సింగ్ కాలేజీని ప్రగతి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు. ప్రిన్సిపాల్ పి.జ్యోతి, కే.సోనీలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అకడమిక్స్ ఇన్ ఛార్జి ఎస్.ఎం. మీరావలి, నర్సింగ్ కాలేజీ డైరెక్టర్లు వి. హరిబాబు,జి.ప్రసాద్ లు పాల్గొన్నారు. "ప్రకాశం" వ్యవ స్థాపకులు కంచర్ల రామయ్యను శాలువాతో సత్కరించారు.





కంచర్ల రామయ్యను విద్యార్థినులు

'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, వాసవి క్లబ్ లెజెండ్స్ కందుకూరు ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు సహకారంతో పట్టణంలోని కేజీబీవీ విద్యాలయం లోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి, మీ తల్లిదండ్రులకు మీకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, మీ పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు.అప్పుడే దాతలు చేసే సేవకు సంతప్తి కలుగుతుందని అన్నారు. ప్రిన్సిపల్ స్వాతి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ వారికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాప్రదయ రవ్వా శ్రీనివాసులు ,ఇన్నమూరి శ్రీనివాసులు, సోమిశెట్టి శశాంక్ పాల్గొన్నారు.



టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

శంఖారావం కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలోని షాదీఖానా వెనుక వైపు, ముత్తరాసుపాలెం, పోతురాజుమిట్ట ప్రాంతాల్లో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య బుధవారం ప్రచారం చేశారు. స్థానికులు ఆమెకు ఘనస్వాగం పలికారు. ప్రచారంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు మంగపాటి శ్రీనివాసరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ వార్డు మహిళలు, పట్టణ కమిటీ మహిళా నాయకులు, స్థానికులు మోసంగి ప్రసాదు, రుద్ర బోయిన రాజు, కష్ణ, హరి, బి నరేష్ , ఆర్ రాజు, ఆర్ చంద్ర, ఎం కోటేశ్వరరావు, రుద్రబోయిన తారక రామారావు, కె శ్రీను, కె ప్రకాష్ కోటపూరి శ్రీనివాసులు, చెమిడిగుంట రాజశేఖర్, తన్నీరు రాజశేఖర్, సయ్యద్ బాబు, సయ్యద్ వలి బాషా, నక్క భాస్కర్, కోరుకుంట్ల విష్ణువర్ధన్, మేడికొండ రంగారావు, మస్తాన్, షేక్ సలాం, షేక్ మునీర్, షేక్ నాయబ్, షేక్ సలీం ఇతర నాయకులు పాల్గొన్నారు.





పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి- వలేటివారిపాలెం : పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సిడిపిఒ షర్మిష్ట పేర్కొన్నారు. నూకవరం అంగన్ వాడీ కేంద్రంలో బుదవారం నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓపాల్గొని పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. తక్కువ ధరకు లభ్యమయ్యే పోషకాలున్న పాలు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు మన జీవన శైలిని ఆహారపు అలవాట్లను మర్చుకొని లోపపోషణ, ఎనీమియ తరిమి కొట్టాలని సూచించారు పోషకాహర పక్షోత్సవాల కార్యక్రమంలో సిడిపిఓ శర్మిష్ట సూపర్వైజర్ సునీత స్కూల్ టీచర్ రాజా కుమారి అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీలు ఉన్నారు.

చిరుధాన్యాలలో అధిక పోషకాలు



ప్రజాశక్తి-మర్రిపాడు : చిరుధాన్యాలలో అధిక పోషకాలు ఉంటాయని, గర్భిణులు, బాలింతలు, పిల్లలు వాటిని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాధ పేర్కొన్నారు. మండలంలోని పలుచోట్ల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారంతో పాటుగా తల్లులు ఇంటి వద్ద పిల్లలకు పోషక విలువలు కలిగిన పదార్థాలు పెడితే వారిలో ఎదుగుదల ఉంటుందన్నారు. పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా తల్లులను సమావేశ పరచి పోషకాహారం గూర్చి అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలు మెండుగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. చిన్నారుల్లో రక్తహీనత అధిగమించేందుకు చిరుధాన్యాలు, ఆకుకూరలు, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలు అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మమ్మ, సూర్యకాంతి, లక్ష్మీ జ్యోత్స్న, సునీల, మల్లీశ్వరి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరంలోని అంగన్‌వాడీ సెంటర్-5లో బుధవారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ న్యూట్రిషన్ బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు అని వాటిని ఎవరు వృథా చేయకుండా తినాలన్నారు. వాటివల్ల శరీరంలో పోషకాల శాతం పెరిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఆయమ్మ హబీబ్, ఎఎన్ఎం ఖజమ్మ, ఆశా వర్కర్ సాబిర, తదితరులు పాల్గొన్నారు.

14వ వార్డులో ప్రచారం



ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గం జనసేన – టిడిపి ఉమ్మడి అభ్యర్థి అయిన కావ్య క్రిష్ణారెడ్డిని, అదేవిధంగా ఎంపి అభ్యర్థి అయిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని బుధవారం 14 వార్డులో బిజెపి – జనసేన నాయకులు రెండోరోజు ప్రచార జోరు పెంచారు. ఈ వార్డులో కావ్య క్రిష్ణారెడ్డికి అపూర్వమైన స్పందన లభిస్తుంది. కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఆళహరి సుధాకర్ ఆదేశాలతో జనసేన 14వార్డ్ ఇన్‌ఛార్జి ఆలా శ్రీనాథ్, పాల్గొన్నారు. జనసేన – టిడిపి నాయకులు లింగం మార్కొండ్, కిషోర్ రెడ్డి, మండ బాలకోటయ్య, నంబూరి పట్టాభిరెడ్డి, మండ ప్రభాకర్, మామిడాల సుధాకర్, గోనేం శివకుమార్ రెడ్డి, పరుసు అనిల్, వినయ్, విశాల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని ముదివర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని దళిత గాంధీజన సంఘం ప్రాంతంలో విపిఆర్ ఫౌండేషన్ తరఫున పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు. వారితోపాటు టిడిపి కోవూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. ముదివర్తి దగ్గర టిడిపి కార్యాలయంలో నాయకులు ఎస్‌కె రఫీ, ఇమాంబాషా, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి బైక్ బోల్తా..

- స్పాట్‌లోనే స్కూటరిస్టు మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని ఆత్మకూరు నుండి నెల్లూరు వైపు వెళ్తుండగా మార్గం మధ్యలో రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు కథనాలు మేరకు.. కలువాయి మండలం తెలుగు రాయిపురం గ్రామానికి చెందిన వెంకటేష్ బుధవారం ఆత్మకూరు మండలం కరటంపాడు గ్రామంలో బంధువులు ఇంటికి బైక్‌పై వెళుతుండగా ఈ క్రమంలో ఆత్మకూరు నుండి నెల్లూరుపాలెం వెళ్లే మార్గం మధ్యలోనే మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద స్కూటర్ అదుపుతప్పి రోడ్డు పక్కన రాళ్ల అదుపు తప్పి రాళ్లపై పడింది. వెంకటేష్ తలకి తీవ్ర గాయాలయ్యాయని స్పాట్‌లోనే దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ముత్యాలరావు, సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి గ్రామానికి చెందిన గణపతి వెంకటరమణారెడ్డి, సునీత దంపతుల కుమార్తె హర్షిత, విష్ణువర్ధన్ రెడ్డిల వివాహానికి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరై నూతన వధువరూలను ఆశీర్వదించారు. నెల్లూరు పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకలకు ఆత్మకూరు నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి హాజరైన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి నూతన దంపతులు హర్షిత, విష్ణువర్ధన్ రెడ్డిలను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ప్రణీత్, చేరెడ్డి నరేంద్ర రెడ్డి, అల్లంపాటి వెంకటరాజా, అంబటి ఉషారాణి, తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి వరికుంటపాడు (దుత్తలూరు) : పాము కాటుకు గురైన శివరామకృష్ణ తల్లిదండ్రులకు టిడిపి నేత కాకర్ల సురేష్ రూ.20వేల రూపాయల ఆర్థికసాయం, కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.



అభం శుభం తెలియని చిన్నారి నిద్రమత్తులో ఉండగా నాగుపాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన దుత్తలూరు మండలం చింతలగుంట గ్రామంలో చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఉదయగిరి టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ దుత్తలూరు మండలం చింతలగుంట గ్రామంలోని మృతుని ఇంటి వద్దకు వెళ్లి మతదేహానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. తల్లిదండ్రులు దుగ్గిన బోయినకృష్ణమూర్తి నాగలక్ష్మి నీ ఓదార్చి ధైర్యంగా ఉండండి అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారు. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయనవెంట కాకర్ల సునీల్, కాకర్ల వెంకట్, మాజీ జెడ్‌పిటిసి సభ్యులు చిదర్ల మల్లికార్జున, శనివారపు చెన్నకేశవరెడ్డి, గూడ నవీన్, గ్రామస్తులు తదితరులున్నారు.

అభివృద్ధి పథంలో పడుగుపాడు సొసైటీ

ప్రజాశక్తి-కోవూరు : రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పడుగుపాడు సహకార సొసైటీ వారికి కావాల్సిన రుణాలను సకాలంలో అందించేలా చొరవ తీసుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పడుగుపాడు సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీ సమావేశ మందిరంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సొసైటీ సిఇఒ గోవర్ధన్‌రెడ్డి, ఎన్‌డిఎల్ఎఒ ఎంవి సుభాషిణి, ఆడిట ర్‌ను సుబ్బరామిరెడ్డి, సూపర్‌వైజర్‌ఎన్.స్వప్న, సొసైటీడైరెక్టర్ జనార్ధన్, తదితరులున్నారు.

సూక్ష్మపోషకాలు అందించేలా చర్యలు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండలంలో రానున్న వ్యవసాయ సీజన్‌కు సంబంధించి రైతులకు సూక్ష్మ పోషకాలు అందించేలా వ్యవసాయ శాఖ ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతిగనర్లో ఉన్న 3 రైతుభరోసా కేంద్రంలో బుధవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత రైతులకు అవగాహన కల్పించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, సుధీర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు మెహర్నిసా, చైతన్య, రైతులున్నారు.

పిల్లలను బడికి పంపాలి

ప్రజాశక్తి-కోవూరు : సమాజాభివృద్ధిలో చదువు కీలకమని, అటువంటి చదువుపై పిల్లలను బడికి వెళ్లనీయకుండా సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతరత్రా పనులకు పంపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఎస్ఎ ఎపిసి ఉషారాణి హెచ్చరించారు. గంగవరం గ్రామ పంచాయతీ రామచంద్రాపురం కాలనీలో స్థానిక గిరిజన పిల్లలను బడికి పంపకుండా ఇతరత్రా కార్యక్రమాలకు పంపుతున్నారని సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఈ ప్రాంత గిరిజనులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఎస్ఎ ఎపిసి ఉషారాణి బుధవారం గ్రామానికి వచ్చి తల్లిదండ్రులతోనూ, విద్యార్థులతోనూ నేరుగా విచారణ చేపట్టారు. ఎవిఎల్ఎస్ సుబ్రహ్మణ్యం, సిఎంఒ పెంచలయ్య, ఎంఇఒలు రహీమ్, బెంచులక్ష్మమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ సాకేత్ సిఆర్‌ఎంటి శ్రీనివాసులు, మహిళా పోలీస్ మనోరమ, తదితరులున్నారు.

'చేయూత'తో లబ్ధిదారులకు ఉపయోగం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజలకు ఇచ్చిన మాట తప్పి, ఆ ప్రజలందరిని వర్షంలను ఘోర ఓటమితో ఇంటికి పంపితే మళ్లీ అధికారం కోసం గతంలో తిట్టిన వారి అక్కున చేరి స్వప్రయోజనాల కోసమే పొత్తులు పెట్టుకుందని, ఇది రాష్ట్ర సంక్షేమం కోసం కాదని ఆయన ప్రయోజనం కోసమేనని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని ఎంజిఆర్ సమావేశ మందిరంలో నిర్వహించిన నాల్గవ విడత వైఎస్ఆర్ చేయూత సంబరాల్లో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన వైఎస్ఆర్ చేయూత సంబరాలలో నాలుగో విడతలు 1346మంది లబ్ధిదారుల కు రూ.25237500ల నగదు నమూనా చెక్కును ప్రజాప్రతినిధుల అధికారులు



చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

నాయకులతో కలిసి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అందజేశారు. అంతకుముందు వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా సొంతంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రధాని నరేంద్ర మోడీని తీవ్రంగా విమర్శించిన చంద్రబాబు నాయుడు వ్యక్తిగత విమర్శలు చేసిన విషయం అందరికీ తెలుసన్నారు. కుటుంబాన్ని చూసుకోలేని వ్యక్తి దేశాన్ని ఏమి కాపాడుతారన్నారు. 2019 నుంచి నిన్న మొన్నటి వరకు పవన్ కళ్యాణ్‌ను సైతం తీవ్రంగా విమర్శించారని, ప్రస్తుతం అధికారం కోసం పొత్తు కలుపుకుంటున్నారని విమర్శించారు. పొత్తు పెట్టుకుంటే పది సీట్లు తగ్గుతాయని ఆయనకు కూడా తెలుసునని అయినా అధికారమే పరమావధిగా పొత్తులు పెట్టుకుంటున్నారని తెలిపారు. గతంలో పొత్తు పెట్టుకోవడంతో టిడిపి ఎంపీలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారని, ఇప్పటి పొత్తుతో ఎంఎల్ఎలు సైతం బిజెపిలో చేరడం తథ్యమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడప దాటకుండానే ప్రతి కుటుంబానికి సంక్షేమానికి అందజేసిన ముఖ్యమంత్రిని ప్రతి ఒక్కరూ మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, కౌన్సిలర్లు కామాక్షి నాయుడు, రమాదేవి, తిరుపతమ్మ, శివకోటారెడ్డి, కొండ స్వరూపారాణి, వైసిపి నాయకులు కొండ వెంకటేశ్వర్లు, సయ్యద్ జమీర్, కొప్పోలు చిన్నపరెడ్డి, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకు సాధిస్తే రూ.50వేలు

ప్రజాశక్తి కోవూరు : పచ్చిపాల రామ నాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో 2023 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో కోవూరు నియోజకవర్గ స్థాయిలో టాప్ ర్యాంకర్లు వచ్చిన నలుగురు విద్యార్థులకు రూ.40 వేల ప్రోత్సాహక నగదు బహుమతిగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులు రెడ్డి తన సొంత నిధులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను పెద్దగా చదువు కోలేదని, చదువు విలువ తెలుసు కాబట్టే విద్యార్థుల్లో పోటీతత్వాన్ని కలిగించేందుకు ఈ నగదు పారితోషకాలను గత సంవత్సరాలుగా క్రమంతప్పకుండా అందజేస్తున్నానని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి పోటీతత్వాన్ని అలవరుచుకోవడమే కాకుండా ఏకాగ్రతతో సాధించాలనే పట్టుదల ఉంటే ఫలితాలు మీ వెంటనే ఉంటాయన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నరసింహులు రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. పడుగుపాడు సహకార సొసైటీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, తల్లిదండ్రులున్నారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట : మండల కేంద్రమైన బోగోలులో తెలుగుదేశం దాని మిత్రపక్షాలైన జనసేన, బిజెపి మండల నాయకుల ఆత్మీయ సమావేశం మండల టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి గెలుపునకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, జనసేన అధ్యక్షులు తిరుమల శెట్టి వెంకటేష్, బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, జనసేన ప్రధాన కార్యదర్శి గంగిపట్ల సురేష్ కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, తెలుగురైతు ఉపాధ్యక్షుడు కాంద్ర రఘురామయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్రంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి వైసిపికి ఓటు వేసి ఆదరించాలని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పిలుపు నిచ్చారు. మండలంలోని భీమవరంలో బుధవారం విజయీభవయాత్ర కార్యక్రమాన్ని



అభివాదం చేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

నిర్వహించారు. అనంతరం విజయీభవ యాత్ర కొనసాగించిన ఎంఎల్ఎ మేకపాటి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఐదేళ్ల పాటు అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ రానున్న కాలంలో జరగబోయే అవృభిద్ధిని గురించి వారికి వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేదల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ వారి ఎదుగుదలకు తోడ్పడుతున్నారన్నారు. అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందజేశారని వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేస్తున్నారని, పారదర్శక పాలనకు నిజమైన అర్థం చెప్పారని వివరించారు. భీమవరంలో సంక్షేమాభివృద్ధి కోసం 3498 మంది లబ్ధిదారులకు డిబిటి, నాన్ డిబిటి పథకాల ద్వారా రూ.12.86 కోట్లను అందజేసినట్లు వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.40లక్షలు అభివృద్ధి పనులు మంజూరు చేయడంతో వాటిని పూర్తి చేశారన్నారు. రూ.2.4లక్షలతో బోర్లు, ఎన్ఆర్ఈజీయస్ ద్వారా రూ.2.23 కోట్ల అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. జగనన్న రెవెన్యూ వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలతో 346మంది రైతులకు లబ్ధి చేకూరిందని వివరించారు. దాని ద్వారా వందల ఎకరాల్లో రైతుల సమస్యలు పరిష్క రించినట్లు వివరించారు. పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు రూ.41.4లక్షలతో జగనన్న లేఅవుట్ మంజూరు చేశామని, సొంతిళ్లు కలిగిన వారికి రూ.9లక్షలు మంజూరు చేశామన్నారు. భీమవరం గ్రామంలో సుమారు రూ.4 కోట్లతో అభివృద్ధి పనులను నిర్వహించామని, ఇందులో ప్రధానంగా సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లతో పాటు నూతన రోడ్ల నిర్మాణాలు, రోడ్లకు మరమ్మతులు, పంట కాలువలు తదితర అభివృద్ధి పనులు నిర్వహించామని వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సర్పంచ్ మందా చెన్నమ్మ, వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులునాయుడు, వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీనివాస్ యాదవ్, జిల్లా మైనారిటీ సెల్ సెక్రటరీ మౌలాలి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు రెడ్డి, రాచాల శ్రీనివాస్ యాదవ్, బేరి రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ నరసింహారావు, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర బృందం పర్యటన



ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో ఇటీవల బర్డ్ ఫ్లూ సోకడం, భోపాల్లోని ప్రయోగశాలలో ఈ వ్యాధి నిర్ధారణ అయింది. ఈ మేరకు అప్పట్లో పశు సంవర్ధక శాఖ, ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికార సిబ్బంది 10 రెస్క్యూ టీములుగా దాగా ఏర్పాటై గ్రామంలో ఉన్న కోళ్లను తీసుకుని వెళ్లి గొయ్యి తీసి అందులో ఖననం చేశారు. ఈ మేరకు ఈ గ్రామాన్ని బుధవారం ఢిల్లీకి సంబంధించిన పశు సంవర్ధక శాఖ జాయింట్ కమిషనర్ డాక్టర్ విజయకుమార్, భోపాల్కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ మనోజ్‌కుమార్ నిశిత పరిశీలన చేపట్టారు. ముందుగా ఈ గ్రామంలో కోళ్లకు వ్యాధి సోకిన వెంకటేశ్వర్లు ఇంటిని సందర్శించి మీరు కోళ్లను ఎక్కడి నుంచి తెచ్చారు. ఎప్పుడు వైరస్ వచ్చింది. ప్రయోగశాలకు ఎప్పుడు తీసుకెళ్లారనే విషయాలపై ఆయన ప్రశ్నించి ఆరా తీశారు. కార్యక్రమంలో పశు సంవర్తక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చైతన్య, డాక్టర్ అరుణ, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, పశువైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి, వెటర్నరీ అసిస్టెంట్ సజ్జాద్, గ్రామ పశుసహాయకులు ఉన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగంపై తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తు న్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్



ర్యాలీని ప్రారంభిస్తున్న రిటర్నింగ్ అధికారి

కుమార్ సహాయ ఎన్నికల అధికారి నెహ్రూబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ కొత్త ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ చేయడం అన్నీ మండలాల విఆర్‌ఒలతో కలుపుకొని కొత్తగా ఓటు వచ్చిన యువకులను ఉత్తేజపరుస్తూ ఓటు వేయించాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు ఎటిఎం ఖాజారంతుల్లా, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహకారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలోని ఎంఎస్ఎంఎవి పార్కులో చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేసే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తిస్థాయి సహకారం అందిస్తామని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో ఎపిఐఐసి, హెచ్‌డిఎఫ్ఎస్ బ్యాంకు ప్రతినిధులతో కలసి పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చి ఔత్సాహికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గం 90శాతం వ్యవసాయంపైనే ఆధారపడి ఉందన్నారు. తొలుత అవగాహన సదస్సుకు హాజరైన ప్రతినిధులకు ఆత్మకూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు అనుకూలమైన అంశాల గురించి ఎంఎల్ఎ మేకపాటి క్షుణ్ణంగా వివరించారు. నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరుకు 3 జాతీయ రహదారులతో పాటు రెండు పోర్టులు కూడా అనుసంధానం అవుతున్నాయని వివరించారు. అంతేకాక ప్రభుత్వ భూమి తమ నియోజకవర్గంలో అత్యధికంగా ఉందని వివరించారు. పరిశ్రమల స్థాపన కోసం ఐఐటి చెన్నయ్ వారితో చర్చించినట్లు, ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కోసం వర్క్‌షాపు నిర్వహించి



మాట్లాడుతున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

అనేక పరిశ్రమలకు అవసరమైన ముడిసరుకులు ఇక్కడే సిద్ధం చేసే విధంగా చూస్తామని, పరిశ్రమలకు ప్రోత్సహించే వారు వీటిని పరీక్షించుకోవచ్చునని కూడా తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఏ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి, ఏ విధంగా ఏర్పాటు చేయాలి, పరిశ్రమల ఏర్పాటుకు ఏ విధమైన తోడ్పాడు లభిస్తుందన్న అంశాల గురించి ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మెట్ట ప్రాంతం, వ్యవసాయాధారిత ప్రాంతం కాబట్టి ఈ ప్రాంతంలో వాటికి సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహించాలని సూచించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటును రూ.కోటి నుండి రూ.5కోట్ల వరకు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని, ఆత్మకూరు నియోజకవర్గంలో చదువుకున్న యువత పట్టణాలు, నగరాలకే వెళ్తున్నారని, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుతో వారందరూ నియోజకవర్గంలోనే ఉపాధి అవకాశాలు పొందుతారని, ఆ విధంగా ప్రోత్సహించాలని కోరారు. తమ పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఆటోనగర్ వాసులకు ప్లాట్స్ అలాట్ మెంట్ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధి కోసం అవసరమైన చర్యలన్నీ తసుకుంటున్నామని వివరించారు. గతంలో ఈ ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు సమయంలో నారంపేటలో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు కాకపోవడంతోనే మనకు సమీప ప్రాంతం బద్వేల్‌లో పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం నారంపేటలోని ఎంఎస్ఎంవి పార్కు రెండోదశ అభివృద్ధి పనులు కూడా ప్రారంభించామని, ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా మన నియోజకవర్గం పారిశ్రామిక ప్రగతి వైపు దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఐ శ్రీనివాసులు (పిఎంయు) మేనేజర్ జిటి భారత్ ఎల్.ఎల్.బి (ఎస్ఐడిబిఐ) విజయవాడ, కె.విజయరత్నం, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నెల్లూరు, షేక్ ఫజలుల్లా, కెపి సుధాకర్ జిఎండి ఐసి నెల్లూరు, దీపక్ కుమార్ ఠాగూర్, రీజనల్ లీడ్ హెచ్‌డిఎఫ్‌సి, కల్లూరి రామకృష్ణ రీజినల్ హెడ్ (ఎన్ఎస్ఎన్‌బి) డబ్ల్యూసి హెచ్‌డిఎఫ్‌సి ఎపి, తెలంగాణ తదితరులున్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్రంలో ఆగిన అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మర్రిపాడు మండలంలోని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని మన్నేటి వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై ఆయనతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలను సమయత్నం చేస్తున్నామని తెలిపారు. ఆగిన అభివృద్ధి కొనసాగాలంటే టిడిపితోనే సాధ్యమని 2024 ఎన్నికలలో టిడిపి విజయఢంకా మోగనుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచకాలు పెరిగిపోయాయని అరాచక పాలనను



ఎంఎల్ఎతో మాట్లాడుతున్న ఎఎంసి చైర్మన్ మన్నేటి

అంతమొందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార న్నారు. సిఎం జగన్మోహన్ రెడ్డి చెప్పే మాటలు వినేందుకు ప్రజలు సిద్ధంగా లేరని నెల్లూరు జిల్లాలో టిడిపి మొత్తంస్థానాలలో విజయఢంకా మోగించను ఒదని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతల శ్రీను, చెన్నకేశవులు, ఓబుల్ రెడ్డి, బొజ్జ నరసిం హులు, రాజ, సుబ్రమణ్యం, గురిజల బాబు, ఆనందరావు, గూడూరు వెంకటేశ్వర రావు, హర్షద్, నారాయణ రెడ్డి, ఖాజారెడ్డి, ఖాదర్‌భాషా, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలిచిన వెంటనే రోడ్డు నిర్మాణం చేపడతా..

ప్రజాశక్తి-కావలి రూరల్

తాను ఎంఎల్ఎగా గెలిచిన వెంటనే తుమ్మలపెంట రోడ్డును ప్రారంభిస్తానని టిడిపి కావలి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తుమ్మలపెంట, అన్నగారిపాలెం పంచాయతీల నుండి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి జనసేన ఆధ్వర్యంలో యువత తుమ్మలపెంట నుండి కావలి టిడిపి కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం కావలి టిడిపి – జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తనను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కష్టం తప్ప కల్మషం తెలియని నిజాయితీపరులు గంగపుత్రులు అని కొనియాడారు. తుమ్మలపెంట రోడ్డు వల్ల మత్స్యకారులు పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. ఈ ఎంఎల్ఎ ఉన్నన్ని రోజులు తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం ముందుకు సాగదని తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్ కట్టే సమయంలో మత్స్యకారులతో అనుబంధం ఏర్పడిందన్నారు.



మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మించిన హార్బర్‌లో మౌలిక వసతులు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవానికి సిద్ధమైన ముఖ్యమంత్రి ని కేంద్ర ప్రభుత్వం చివాట్లు పెట్టడంతో పోర్టు ప్రారంభోత్సవం ఆగిందన్నారు. మత్స్యకారుల సమస్యలు ఏరోజైనా ముఖ్యమంత్రితో ఈ ఎంఎల్ఎ చర్చించారా.. అని ప్రశ్నించారు. ఎలాంటి అశ్రద్ధ వహించకుండా, నిర్లక్ష్యానికి తావివ్వకుండా ఈ ఎంఎల్ఎను సాగనంపేలా ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటేయ్యాలని కోరారు. కావలి ఎంఎల్ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. టిడిపి – జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

స్థానిక నమస్కార్ సెంటర్‌లో 3వ రోజు బుధవారం టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డికి వ్యాపారవర్గాలు అపూర్వ స్వాగతం పలికారు. వ్యాపారవర్గాలు, కావలిగాంధీ, ఆర్యవైశ్య ప్రముఖులు తిరివీధి ప్రసాద్ నేతృత్వంలో పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యాపార వర్గాలతోపాటు అన్నివర్గాల ప్రయోజనాల పరిరక్షణకు శక్తి మేర కృషి చేస్తానన్నారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను ఎంఎల్ఎగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా గెలిపించాలని లోకల్ మేనిఫెస్టోను అమలు చేసి కావలి పట్టణాన్ని బెస్ట్ లివింగ్ సిటీగా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.

వ్యక్తిత్వ వికాసానికి గైడెన్స్

ప్రజాశక్తి-ఉదయగిరి


ఎపిఆర్ఎస్ గండిపాలెం పూర్వ విద్యార్థుల సంఘం ఎఎజితో ప్రత్యూష సుబ్బారావు నేతృత్వంలో వ్యక్తిత్వ వికాసం కెరీర్ గైడెన్స్ సెషన్‌ను నిర్వహించారు. గండిపాలెం ఎపిఆర్ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ లక్ష్యాలను నిర్దేశించుకోవడం వాటిని సాధించడానికి అవసరమైన సాధనాలతో తనను తాను సిద్ధం చేసుకోవడం ప్రాముఖ్యతను సుబ్బారావు తెలిపారు. అనంతరం ఎఎజి వైస్ ప్రెసిడెంట్ షారన్ సుమన్, పాఠశాల పురోగతి విద్యార్థుల సంక్షేమానికి నిరంతర సహకారాన్ని అందిస్తున్న పూర్వ విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రిన్సిపాల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం



ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని వైకుంఠపురం, పుల్లారెడ్డినగర్ ప్రాంతాలలో నూతనంగా నిర్మించిన రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. కోలాహలంగా స్థానికుల ఆనందోత్సాహాల నడుమ పండుగ వాతావరణం తలపిస్తూ ఈ కార్యక్రమాలు జరిగాయి. మొత్తం రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయల వ్యయంతో ఈ భవనాల నిర్మాణం పూర్తయినట్లు ఎంఎల్ఎ వెల్లడించారు. వీటి ద్వారా పేదలకు అధునాతన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. వైద్యారోగ్యశాఖ అధికారులు, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చిన్న పుల్లయ్య, ప్రభాకర్ నాయుడు, అశోక్, ఈతముక్కల బాలమురళి రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మూడో వార్డులో విస్తృత ప్రచారం



ప్రజాశక్తి-కావలి : ఇండిపెండెంట్ అభ్యర్థి పసుపులేటి సుధాకర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అయన సతీమణి పసుపులేటి సుగుణమ్మ బుధవారం కావలి పట్టణంలోని మూడవ వార్డు మాధవయ్య స్కూల్ ప్రాంతం నుంచి ఇంటింటి ప్రచారం చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో తమకు సహకరించి గెలిపించాలని కోరారు. కాగా ప్రతి ఇంటికి వెళ్లి సుగుణమ్మ స్థానికులను ఆప్యాయంగా పలకరిస్తూ తన పర్యటన కొనసాగించారు. పసుపులేటి స్వతంత్ర పార్టీలో వందమంది స్థానికులు చేరారు.

సీనియర్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతం



ప్రజాశక్తి-కావలి : ఇంటర్మీడియట్ పబ్లిక్ (ఫిజిక్స్ -2, ఎకనామిక్స్-2) రెండవ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఆర్ఐ ఒ.డాక్టర్ ఎ.శ్రీనివాసులు తెలిపారు. ఆయన కావలిలో పలు కళాశాలలను తనిఖీ చేశారు. ఉదయం కావలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద పరీక్షల సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.



కేంద్ర బలగాల కవాతు

ప్రజాశక్తి-అనంతసాగరం

సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా మండలంలోని అనంతసాగరం మినగల్లు రేవూరు శంకర్ నగరం గ్రామాలలో ఎస్‌ఐ సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. మండలంలోఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఎస్ఐ ప్రజలకు సూచించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరులోని గాంధీపార్కు సెంటర్లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బుధవారం దేవదాయ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసులు పర్యవేక్షణలో కోవూరు కార్యనిర్వాహణ చేపట్టారు. మొత్తాదు ఈ పాలుడిలో రూ.83,331 అధికారి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు సంపూర్ణమ్మ, ఆలయ ఛైర్మన్ ధర్మకర్తలు మోహన్ హనుమారెడ్డి, తదితరులున్నారు.

రంజాన్ మాస శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలకు ఉపక్రమించిన ముస్లిం సోదరులకు మండల వైసిపి యువజన విభాగా అధ్యక్షులు కేతుబోయిన రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ సమస్త మానవాళి సంక్షేమమే రంజాన్ పవిత్ర దీక్షల పరమావధి కావాలని ఆయన ఆకాంక్షించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కలిగిరి

ఉదయగిరి నియోజకవర్గంలో జరిగిన అన్ని అంశాలపై చర్చకు తాను సిద్ధం అని, ఇతరులూ సిద్ధమా.. అని ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి ఉదయగిరి టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ సవాల్ విసిరారు. కలిగిరి మండల టిడిపి ఆత్మీయ సమావేశం కలిగిరి పట్టణంలో మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లాడుతూ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రతి సందర్భంలోనూ తన పేరును ప్రస్తావిస్తూ అమెరికా నుండి వచ్చాడు అమెరికాకు వెళ్తాడని సంబోధించడం మంచిది కాదన్నారు. మెట్ట ప్రాంత అభివృద్ధి కోసం అమెరికా వెళ్లి శ్రీమంతులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. మెట్టప్రాంతానికి శ్రీమంతులు అవసరమన్నారు. అంతేగానీ 25 సంవత్సరాలు కాలం పాటు ఈ ప్రాంతానికి సేవ చేయాలన్న సంకల్పంతో వచ్చాను తప్ప మీలా ఎన్నికల సమయంలో రాలేదన్నారు. గత 40 సంవత్సరాల కాలంలో ఈ ప్రాంతంలో ఉన్న మీరు మీరు ఏమి చేశారో చెప్పాలన్నారు. రాజకీయాలలో రాజకీయాలు చేయడం కోసం రాజకీయాలు చేయకూడదని, సేవ చేసేందుకు రాజకీయాలు చేయాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల్లో పోటీ చేద్దామని హితవు పలికారు. ఉదయగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు మిగిలిన అన్ని అంశాలపై తాను చర్చకు సిద్ధమని మీరు సిద్ధమైతే చెప్పండి అని సవాల్ విసిరారు. గౌరవప్రదంగా రాజకీయాలు చేద్దామని, హితవు పలికారు. కార్యక్రమంలో కలిగిరి టిడిపి శ్రేణులు కార్యకర్తలు టిడిపి మండల కన్వీనర్ బుజ్జం వెంకటకృష్ణారెడ్డి, కాకు మహేష్, గంజం రాఘవేంద్ర, స్వర్ణ కొండయ్య, జనసేన ఉదయగిరి నియోజకవర్గ నాయకులు నీలి ఓబయ్య, తదితరులున్నారు.



మాట్లాడుతున్న కాకర్ల సురేష్



నరసింహులురెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కోవూరు

సమాజాభివృద్ధిలో చదువే కీలకమని, ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యులు డి.నిరంజన్ బాబు రెడ్డి పిలుపునిచ్చారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో 2023 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో కోవూరు నియోజకవర్గ స్థాయిలో టాప్ ర్యాంకర్‌గా వచ్చిన నలుగురు విద్యార్థులకు రూ.40వేలు ప్రోత్సాహక నగదు బహుమతిగా "మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తన సొంత నిధులను అందజేశారు. కార్యక్రమంలో పడుగుపాడు సహకార సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, విద్యార్థినులు, తల్లిదండ్రులున్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం బేతానిపేటకు చెందిన పలువురు వైసిపి నాయకులు గుంటగాని రాజ్‌కుమార్, గోసాల విజయ్ కుమార్, తాతపూడి ప్రదీప్, గుంటగాని వెంకటేశ్వర్లు, జి.రజిని కుమార్, తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు. వీరికి కావలి నియోజకవర్గ టిడిపి - జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా చేరిన వారికి పార్టీలో సంస్థ స్థానం కల్పిస్తామని, వారికి హామీ ఇస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని వారిని కోరామన్నారు. కార్యక్రమంలో ముంతాల వెంకన్న, గోచిపాతల సంజయ్, బంక ప్రదీప్, నెల్లూరు పిలిమోన్ రాజ్, గోసాల శ్యామ్, అంపాల జయానంద్, జి. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు

దర్గామిట్టలోని ఏ పి ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ భవన ఆవరణం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా లోని మహిళా ఉద్యో గినులకు ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా మహిళా విభాగం చైర్ పర్సన్ కన్వీనర్ యు. చిన్నమ్మ,ఏ వీ ఎస్ శారద ల అధ్యక్షతన ఈ క్రీడా పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమమును ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి. వెంకటేశ్వర్లు , ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా విభాగం వైస్ చైర్ పర్సన్ కే స్వర్ణలత జెండా ఊపి ఆటల పోటీలను ప్రారంభించారు. బుధవారం వ్యాస రచన, వక్తృత్వము, పాటల పోటీలు,నత్య పోటీలు,లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించారు. ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, కార్యదర్శి నాయుడు వెంకట స్వామి, అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గాదిరాజు రామకష్ణ,ఉపాధ్యక్షులు ఈదూరు కరుణమ్మ, సంయుక్త కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య,ఈదూరు విజయ్ కుమార్ ,నగరఅధ్యక్షులు చిలక రామకష్ణా రెడ్డి,కార్యదర్శి దేగల మార్కండేయులు జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు అన్ని శాఖల ఉద్యోగినులు పాల్గొన్నారు.





ఎంపి ఆదాలను సన్మానిస్తున్న దృశ్యం

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

కాంగ్రె గంగినాయుడు కుమారుడు కాంగ్రె సతీష్ భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి రూ.15వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణగా బుధవారం అందజేశారు. గత మూడు సంవత్సరాల కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా అందజేస్తున్నారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె సింహాద్రి రావు మాట్లాడుతూ సతీష్ గత మూడు సంవత్సరాలుగా ప్రతినెలా నిత్యావసర సరుకులు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సతీష్ నాయుడు ఫాలోవర్స్ ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవాని, ఆదరణ కేంద్రంలోని సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు బుధవారం ఉదయం 11 గంటలకు తెలుగు రామాయణం రచించిన మహా కవయిత్రి మొల్ల జయంతి వేడుకను ఎఎస్‌పేట ఎంపిడిఒ కె.వెంకటేశులు ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి సి.శ్రీనివాసులు, దుబగుంట ఎంపిటిసి వీరయ్య, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి పలువురు మద్దతు

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి రూరల్ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి రూరల్ క్రిస్టియన్ మైనారిటీ సోదరులు మద్దతు ప్రకటించారు. బుధవారం నెల్లూరు రామ్మూర్తి నగర్లోని రూరల్ వైసిపి కార్యాల యంలో రూరల్ వైసిపి ఎం ఎల్‌ఏ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని క్రైస్తవ సోదరులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరిం చారు. జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ రాజేష్ దాసరి ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి పరిచయం చేశారు. రానున్న ఎన్నికల్లో ఆదాల ప్రభాకర్ రెడ్డికి అండగా ఉండి ఆయన విజయానికి కృషి చేస్తామని తెలిపారు. తన నాయకత్వంపై విశ్వాసం ప్రకటించి మద్దతు తెలిపిన క్రైస్తవ సోదరులందరికి తన సహాయ సహకారాలు అందిస్తానని ఆదాల హామీనిచ్చారు.

ఎన్నికల కోడ్‌పై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో మండల ప్రజాభివృద్ధి అధికారి తాజ్‌మస్రూర్ ఆధ్వర్యంలో బుధవారం సచివాలయ ఉద్యోగస్తులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులకు ఎన్నికల కోడ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పార్లమెంట్, శాసనసభ ఎన్నికల దృష్ట్యా అధికారులు ఎన్నికల కోడ్ అమలు చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించగానే గ్రామాలలోని ప్రజాప్రతినిధులు ఫోటోలు తొలగించాల న్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి రమేష్ పాల్గొన్నారు.

సరస్వతి పూజ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండల కేంద్రం మైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం మంచి ఫలితాలు సాధించా లని చదువు తల్లి సరస్వతి దేవిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షల హాల్ టికెట్లను అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల అధ్యక్షులు రసూల్ పఠాన్ పిలుపు మేరకు నేడు జెడ్‌పిహెచ్ స్కూల్లో సరస్వతి పూజ కార్యక్రమం జరుపుకుంటున్న పదవ తరగతి విద్యార్థుల దగ్గరకు వెళ్ళి వారికి పరీక్షలకు రాసేందుకు సిద్ధముగా ఉన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వారికి ఎక్సామ్ ప్యాడ్, పెన్నులు అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గోసుకొండయ్య, మాధవ్, మధు కృష్ణ, జనసేన యువకులు నిఖిల్, నవీన్, తేజ, ముకేశ్, ఉమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు శంకరయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. పదో తరగతి పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు రూ.3వేలు, రెండో బహుమతి సాధించిన విద్యార్థులకు రూ.2వేల నగదు బహుమతులు అందజేస్తామన్నారు. పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సుశీల, ఉపాధ్యాయులు, ప్రమీల, జూనియర్ అసిస్టెంట్ కోడి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేట మండలం గుంపర్లపాడు గ్రామం లోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు పోతులూ రయ్య ఆధ్వర్యంలో సరస్వతి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థుల కు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. పాఠశాలలో 1999 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పదో తరగతి విద్యార్థుల కు పరీక్షా సామాగ్రిని అందజేశారు. అదేవిధంగా గ్రామా నికి చెందిన కనకమ్మ, మస్తాన్ విద్యార్థులకు పెన్నులను బహూకరించారు.